ప్రజాశక్తి

గురువారం 3 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

జాతీయ కళాశాలను స్వాధీనం చేసుకుంటాం

- ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్తు పరిరక్షణ సమితి విజ్ఞప్తిపై స్పందించిన సిఎం
- వచ్చే అక్టోబర్‌కు బందరు పోర్టు నిర్మాణం పూర్తి
- మెడికల్ కళాశాలకు పింగళి పేరు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : వచ్చే అక్టోబర్ నాటికి బందరు పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అలాగే మచిలీటప్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాలను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామని, బందరు మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెడతామని చెప్పారు. కష్ణా జిల్లా మచిలీపట్నంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మచిలీపట్నం ఎజె కళాశాల ఆవరణలో

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

జరిగిన 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులతో కలిసి చీపురుతో శుభ్రం చేశారు. గాంధీ జయంతి (మిగతా 2లో)

దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

- 6 వేల మందితో బందోబస్తు
- 1400 మంది పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్, విజయవాడ : నగరంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు సర్వం సిద్ధమయ్యాయి. ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు బుధవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అధికారులు, సిబ్బందికి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, దిశానిర్దేశం (మిగతా 2లో)

భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- పొంగిపొర్లిన డ్రైన్లు
- జనజీవనం అస్తవ్యస్తం
- స్తంభించిన ట్రాఫిక్
- దసరా ఏర్పాట్లపై ప్రభావం

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరానికి వర్షం గండం వీడటం లేదు. బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఉరుములు-మెరుపులతో కూడిన భారీ వర్షానికి విజయవాడ నగరం తడిచి ముద్దయింది. విజయవాడ రూరల్‌ఏరియాలో కూడా వర్షం కురిసింది. నగరంలో డ్రైయిన్లు పొంగిపొర్లాయి. పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తం అయింది. ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చిరు వ్యాపారాలు, భవన నిర్మాణం, హమాలీ, ముఠా, ఇతర ఆయా రంగాల పనులపై కూడా తీవ్రమైన ప్రభావం చూపింది. మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండలు...ఆ తరువాత ఒక్క సారిగా ఆకాశం మేఘావృతం అయ్యి దట్టమైన మబ్బులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2.30 గంటల సమయములో ప్రారంభమైన వర్షం 4 గంటల వరకు కురిసింది. ఆతరువాత రాత్రి 7 గంటల (మిగతా 2లో)

దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఉత్సవాలతోపాటు మరో మూడు రోజులపాటు 15వ తేదీ వరకు జరిగే భవానీ దీక్షల విరమణను విజయవంతం చేసేందుకు అధికార బందాలను ఏర్పాటు చేశారు. మొత్తం 26 సెక్టార్లలో ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 9 గంటల వరకు, రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు మూడు షిఫ్టుల్లో బందాలను నియమించారు. ఏర్పాట్లపై ఇప్పటికే కలెక్టర్ డాక్టర్ సృజన, నగర పోలీసు కమిషనర్, రాజశేఖర్‌బాబు, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య, డీఆర్వో వి. శ్రీనివాసరావు, దేవాదాయశాఖ అధికారులు, సంబంధితపాలకవర్గం పర్యవేక్షించి, సమీక్షించారు. దసరా ఉత్సవాల బందోబస్తుకు 6000 వేల మంది పోలీసు అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. 1400 మంది శానిటేషన్ కార్మికులు పారిశుధ్య పనుల్లో నిమగ్నమవుతారు. దేవస్థానం పరిసర ప్రాంతాలతో పాటు బస్టాండ్, కృష్ణవేణి ఘాట్, పద్మావతి ఘాట్ తదితర ప్రాంతాల్లో శానిటేషన్ పని చేయడానికి 1400 మంది రోజు వారీ కార్మికులను విజయవాడ నగరపాలక సంస్థ కేటాయించింది.

నేటి నుండి దుర్గమ్మకు అలంకారాలు

ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో దుర్గమ్మను వివిధ రూపాల్లో అలంకరించనున్నారు. 3న శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి, 4న శ్రీ గాయత్రీ దేవి, 5న శ్రీ అన్నపూర్ణాదేవి, 6న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 7న శ్రీ మహా చండీ దేవి, 8న శ్రీ మహాలక్ష్మీదేవి, 9న శ్రీ సరస్వతీ దేవి (మూలా నక్షత్రం), 10న శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి), 11న శ్రీ మహిషాసుర మర్ధనీదేవి, 12న శ్రీ రాజరాజేశ్వరీ దేవి (విజయదశమి)గా దుర్గమ్మను అలంకరిస్తారు. 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు కృష్ణానదిలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను హంస వాహనంపై ఉంచి తెప్పోత్సవం నిర్వహిస్తారు.

ప్రజాపోరాటాల ద్వారానే విశాఖ ఉక్కు పరిరక్షణ

రెండో రోజుల దీక్షల్లో నేతలు
పలు సంఘాల నేతలు సంఘీభావం

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజా పోరాటాల ద్వారానే విశాఖ ఉక్కుఫ్యాక్టరీని కాపాడుకోగలమని, అందుకు రాజకీయాలకతీతంగా అందరూ ఏకమై ఉద్యమించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకించండి..విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణా పోరాట ఐక్యవేదిక రెండవ రోజు (బుధవారం) నిరసన దీక్షలు జరిగాయి. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణా వేదిక రాష్ట్ర చైర్మన్ సిహెచ్ నర్సింగ్‌రావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు రామకృష్ణ, సిఐటియు నాయకులు ఎం శ్రీనివాస్, ఎం సోమేశ్వరరావు, ఇవి నారాయణ, ఎల్‌రాజు, ఎ కమల దీక్షల్లో కూర్చున్నారు. తొలుత ఈ దీక్షలను ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాద్ ప్రారంభించారు. దీక్షల్లో కూర్చున్న వారి మెడల్లో దండలు వేసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీక్షలకు సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇవి నారాయణ అధ్యక్షత వహించారు. దీక్షలనుద్దేశించి నర్సింగ్‌రావు మాట్లాడుతూ...పోరాటాల ద్వారానే విశాఖ ఉక్కును కాపాడుకోగలమని అన్నారు. 32 మంది బలిదానంతో ఆనాడు విశాఖ ఉక్కును సాధించుకోగలిగామని అన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎ రవీంద్రనాద్ మాట్లాడుతూ...విశాఖ ఉక్కు పరిరక్షణకు రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరణ చేయడానికి మొగ్గు చూపుతున్నా...సుధీర్ఘకాలం నుంచి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న పోరాటాలతో ఈ ప్రభుత్వాలు వెనుకంజ వేస్తున్నాయని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి దీక్షలకు మద్దతునిచ్చి మాట్లాడారు. కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ...విశాఖ స్టీల్‌ఫ్యాక్టరీని కాపాడుకునేందుకు కార్మిక సంఘాలు చేస్తున్న ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు. టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు, పెన్షనర్స్‌అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌ఎ శాస్త్రి, ఎల్‌ఐసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు సిహెచ్ కళాధర్, యుటిఎఫ్ ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు, పిఒడబ్ల్యు నాయకులు పద్మ, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ, నాయకులు దుర్గాంభ, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్, ఎఐటియుసి నాయకులు ఎం సాంబయ్య తదితరులు దీక్షలకు సంఘీభావం తెలిపారు.

దీక్షల్లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో కూడా ఉరుములు-మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమై రాత్రి 10.30 వరకు కూడా కురుస్తూనే ఉంది. పండిట్ నెహ్రూ బస్‌స్టేసన్ సమీపంలో ఉన్న ఆర్‌యుబి (రైల్వే అండర్ బ్రిడ్జి), అలాగే కాళేశ్వరరావు మార్కెట్ పక్కనే ఉన్న ఆర్‌యుబిలోకి పెద్ద ఎత్తున నీరు చేరింది. దీంతో రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. వరద ప్రభావం నుంచి ఇంకా తేరుకోని సింగ్‌నగర్‌లోని పలు లోతట్టు ప్రాంతాల్లో ఇప్పుడు కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున రహదారులపైనే నీరు నిలబడింది. కొన్ని ఇళ్లల్లోకి నీరు చేరింది. డ్రైయినేజీలు పొంగడం, సైడ్ కాలువల పారుదల లేకపోవడంతో లోతట్టు ప్రాంతంగా ఉన్న కండ్రిక, రాజీవ్‌నగర్, ఎల్‌బిఎస్ నగర్, శాంతినగర్, పటేల్‌నగర్, సుందరయ్యనగర్, వాంబేకాలనీ ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి నీరు చేరింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలబడిపోయింది. కురిసిన వర్షం బీభత్సానికి 61వ డివిజన్ శాంతినగర్‌లో పోలమ్మతల్లి గుడి కూలిపోయింది. దుర్గామల్లేశ్వరస్వామి గుడి పైన, దిగువన దేవీనవరాత్రి ఉత్సవాలకు చేసిన ఏర్పాట్లపై కూడా వర్షం ప్రభావం పడింది. దేవాలయం వద్ద, దిగువన ఏర్పాటు చేసిన టెంట్లు వర్షానికి కూలిపోయాయి. అలంకరణలు దెబ్బతిన్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజాసామాగ్రి కొనడానికి వచ్చిన ప్రజలు సైతం ఈ వర్షంలో చిక్కుకున్నారు. బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, బెంజిసర్కిల్, బీసెంట్ రోడ్డు, మొగల్రాజపురం తదితర ఏరియాల్లో ట్రాఫిక్ భారీ ఎత్తున నిలిచిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేయడానికి పోలీసులకు తలకుమించిన భారంగా తయారయింది. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఊర్మిళానగర్, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కృష్ణలంక, రామలింగేశ్వర్‌నగర్ తదితర ఏరియాల్లో కూడా డ్రైయిన్లు పొంగిపొర్లి రహదారులపై పెద్ద ఎత్తున నీరు చేరింది. డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండటం, షిల్టు పేరుకొని పోవడం, బారీ వర్షాలు నమోదు కావడంతో జగదిగ్బంధంలో నగరం తరుచూ గురిఅవుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగు చేస్తున్నప్పటికీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శ లేకపోలేదు. వరుసగా నష్టపోతున్న వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు కె దుర్గారావు, పీరు సాహేబ్‌కోరుతున్నారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సిఎం చంద్రబాబు

జాతీయ కళాశాలను స్వాధీనం చేసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా కళాశాల ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోనేరు సెంటర్ వద్ద డివైడర్లకు రంగులు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మచిలీపట్నంలోని చెత్త డంపింగ్ యార్డ్, బందరు పోర్టు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో, ఎజె కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎం మాట్లాడారు.

వచ్చే అక్టోబర్ నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి

పిపిటి పద్ధతిలో రూ.3669 కోట్లతో బందరు పోర్టు నిర్మాణం జరుగుతోందని సిఎం చంద్రబాబు చెప్పారు. దీని నిర్మాణాన్ని వచ్చే ఏడాది అక్టోబర్‌కు పూర్తి చేస్తామన్నారు. బందరు పోర్ట్ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కేవలం రూ.865 కోట్లతో 24 శాతం మేర పనులను మాత్రమే పూర్తి చేసిందని తెలిపారు. పోర్ట్ నిర్మాణంలో ప్రస్తుతం నాలుగు బెర్తులతో మాస్టర్ ప్లాన్ ఉందని, కానీ 16 బెర్తుల వరకు అవసరం ఉంటుందని చెప్పారు. అయినా ప్రస్తుతం పెంచాల్సిన అవసరం లేదన్నారు. పోర్టుకు ప్రస్తుతం 38.30 ఎకరాలు అవసరం అవుతాయని, వీటిలో 32 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, మిగిలిన 6.30 ఎకరాలకు భూసేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోర్ట్ నిర్మాణానికి మొత్తం 3696 ఎకరాలు అవసరం ఉంటుందన్నారు. అలాగే మచిలీపట్నం - రేపల్లె రైల్వేలైన్‌కు కృషి చేస్తామన్నారు.

ఆంధ్ర జాతీయ కళాశాలను స్వాధీనం చేసుకుంటాం

ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆ కళాశాలను పరిరక్షిస్తామని ప్రకటించారు. మచిలీపట్నంలోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రహవేదిక సభలో ఆయన మాట్లాడుతూ కళాశాలకు ఉన్న 300 ఎకరాలను ప్రభుత్వం ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

మచిలీపట్నం మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు

మచిలీపట్నం మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెడతామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. 1919లో మహాత్మాగాంధీ మొదటిసారి కష్ణా జిల్లాకు వచ్చి సత్యాగ్రహ సభలో పాల్గొన్నారని, 1921లో ఇక్కడ జరిగిన అఖిల భారత మహాసభలో పాల్గొనేందుకు వచ్చిన గాంధీకి కృష్ణాజిల్లా గడ్డపై పుట్టిన పింగళి వెంకయ్య తాను రూపొందించిన జాతీయ పతాకాన్ని అందించారని గుర్తుచేశారు.

మచిలీపట్నం అభివృద్ధికి తోడ్పడాలి
సిఎంకు మంత్రి కొల్లు విజ్ఞప్తి

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన మచిలీపట్నం కాలక్రమంలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. జనాభా పెరిగిన నేపథ్యంలో బందరులో మంచినీటి సమస్య పరిష్కారానికి మరో రెండు చెరువులు అవసరం ఉందన్నారు. చెత్త డంపింగ్ యార్డును వీలైనంత త్వరగా తరలించాలని, కేంద్ర సహకారంతో పర్యాటక అభివద్ధికి తోడ్పాటు అందించాలని, బందర్ బీచ్ అభివద్ధికి సహకారం అందించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా కామన్ డవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని, గోల్డ్ కవరింగ్ పరిశ్రమకు ఎంఎస్‌ఎంఇని జత చేసి మెరుగైన ఉపాధి కల్పించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బందరును ఉపాధికి కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

మచిలీపట్నం - రేపల్లే రైల్వే లైనుకు కృషి చేయాలి : ఎంపి బాలశౌరి

బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ వరదలను తట్టుకునే విధంగా కష్ణానది దిగువ ప్రాంత కరకట్టలను బలోపేతం చేయాలని, ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న మచిలీపట్నం - రేపల్లె రైల్వేలైన్ ఏర్పాటుకు కషి చేయాలని సిఎంను కోరారు.

పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు

ఇటీవల బుడమేరు వరదల సమయంలో విజయవాడలో పారిశుధ్య పనులు నిర్వహించిన మచిలీపట్నం నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులు కటారి జానకి లక్ష్మి, బంగారు విజయలక్ష్మి, దలాయి దుర్గాప్రసాద్, ఓసూరి శ్రీనివాస్‌కు, స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమకర్త దాసరి రామకష్ణ ప్రసాద్, పద్మావతి దంపతులకు ప్రశంస పత్రాలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. స్వచ్ఛతాహి సేవ 2024 రాష్ట్రస్థాయి పురస్కారాలను విశాఖపట్నం, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్లు సంపత్ కుమార్, బాపిరాజు, టి.రామ్ కుమార్ (తణుకు), అలాగే జిల్లా స్థాయి అధికారులు అనంతపురం నుంచి కేఎల్ ప్రభాకర్, పశ్చిమగోదావరి నుంచి అరుణశ్రీ, అన్నమయ్య నుంచి ధనలక్ష్మి పురస్కారాలు పొందారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు పి.నారాయణ, కొలుసు పార్థసారథి, ఎంఎల్‌ఎలు వెనిగళ్ల రాము, కాగిత కష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, మండలి బుద్ధ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, ఎంఎల్‌సి పంచుమర్తి అనురాధ, ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, కలెక్టర్ డి.కె. బాలాజీ, ఎస్‌పి ఆర్.గంగాధర్ రావు, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ, జెసి గీతాంజలి శర్మ, మాజీ ఎంఎల్‌ఎ బూరగడ్డ వేదవ్యాస్, పోర్ట్ ఇంజినీర్ తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

సిఎంకు ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్తు పరిరక్షణ సమితి విజ్ఞప్తి

దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలో నడుస్తున్న ఆంధ్ర జాతీయ కళాశాల, దాని అనుబంధ సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ పరిరక్షణ సమితి ఆధ్వర్యాన సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం మచిలీటప్నం ఎజె కళాశాలలో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద పరిరక్షణ సమితి కన్వీనర్ కొడాలి శర్మ తదితరులు సిఎంకు వినతిపత్రం అందించారు. ఈ కళాశాల జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర వహించిందని, ఆ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని శర్మ వివరించారు. ఇక్కడ జాతీయ పతాకం రూపకల్పన జరిగిందన్నారు. జాతీయోద్యమం సందర్భంగా మహాత్మా గాంధీ రెండుసార్లు ఈ కళాశాలకు వచ్చారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులు, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు వి.శశిధర్, ఎజెకె ఐటిఐ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బి.వి.ఎన్.రాజాబాబు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రావి వెంకట్రావు, సిహెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్తు పరిరక్షణ సమితి నేతలు కొడాలి శర్మ, వి.శశిధర్ తదితరులు

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S. No. 273/2021

Between:-

చాపా వెంకటేశ్వర రావు వగైరాలు ... వాదులు

మరియు

కొక్క సురేఖ ... ప్రతివాది

ప్రతి వాది అడ్రస్:-

కొక్క సురేఖ, తండ్రి వెంకట సత్యనారాయణ మూర్తి, డోర్ నెం. 23/200ఎ, బచ్చుపేట, మచిలీపట్నం.

పై నంబరు దావాలో ప్రతివాదైన కొక్క సురేఖ అనే మీరు అనేక మార్లు కోర్టు నుంచి నోటీసులు పంపినచో అమలు జరగనందున మీరు కోర్టుకు హాజరగుటకు ది 4.10.2024వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం గం. 10.30.ని.లకు మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరు కాగలరు.లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు లతో//

వాయిదా తేదీ:4-10-2024. **ఇట్లు**

బొమ్మిశెట్టి ఫణికుమార్,

ది. 2-10-2024, **న్యాయవాది,**

నందిగామ. **నందిగామ, ఎన్టీఆర్ జిల్లా.**

ఆయా పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అంగన్వాడి ఆయా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ విజయ ఫ్లోరెన్స్ బుధవారం కోరారు. మండలంలోని విన్నకోట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 4వ సెంటర్లో అంగన్వాడి సహాయకురాలి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

యోగా శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ జిల్లా గవర్నర్ గద్దే శేషగిరి యోగా శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని క్లబ్ సభ్యులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు అంకాల సత్యనారాయణ, కే డి వి ఎన్ శ్రీనివాస్, గురువెల్లి కష్ణ 30మంది క్లబ్ సభ్యులు, ఇతరులు 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వల్లభనేని సుబ్బారావు జానకి అమ్మ జ్ఞాపకారణం వారి కుటుంబ సభ్యుల సహకారం వందమంది నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, వైపిసి ప్రసాద్, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : గాంధీ జయంతిని పురస్కరించుకొని అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాధిపతి డాక్టర్ ఏ వీర కుమారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం స్థానికంగా ఉన్న అనాధలు, దిక్కులేని వారు వికలాంగులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. అదేవిధంగా యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ వీర కుమార్ ఆధ్వర్యంలో అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర 20047లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల గార్డెన్ లో ప్లాంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వంగర శేషగిరిరావు తదితరులు పాల్గొనగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి, స్వచ్ఛంద సేవా కార్యకర్త కళాశాల ఉద్యోగి బచ్చు ఆదినారాయణ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేసిన సేవలను అభినందించారు.

పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

గ్రామసభల్లో పాల్గొన్న అధికారులు

గ్రామ సభలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం, పమిడి ముక్కల, తాడింకి, కష్ణాపురం, లంకపల్లి గ్రామాల్లో గ్రామ సభలు బుధవారం జరిగాయి. ఈ సభల్లో పలు పనులకు ఆమోదం తెలిపారు. ఇఓపిఆర్డి వెంకటేశ్వ రరావు, కపిలేశ్వరం గ్రామ కార్యదర్శి విద్యాధర్, గ్రామ కార్యదర్శి సుధాకర్ పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత పాల్గొన్నారు.

పాములలంకలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : బహుజన టీచర్స్ అసోసియేషన్ తోట్లవల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు పి.రాయల్ కషితో వరద ముంపునకు గురైన తోట్లవల్లూరు మండలం పాములంక గ్రామ సచివాలయంలో బుధ వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 300 మంది వివిధ రోగులను పరీక్షించి మందులు అందించారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ కష్ణా జిల్లా అధ్యక్షులు తాతా సూరిబాబు , ప్రధాన కార్యదర్శి మట్టా రాజేష్ , మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. పీటర్సన్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఫోన్, నగదు అపహరణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గన్నవరం : తనకు చెందిన ఫోన్ తో పాటు పదివేల రూపాయలు పోవడంపై బాపులపాడు మండలం ఉమహేశ్వర పురంకు చెందిన పప్పు రాకేష్ బుధవారం వీరవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. బాధితుడు రాకేష్ గుడివాడ పట్టణంలో వార్డు ప్లానింగ్‌లో సెక్రటరీగా పని చేస్తున్నాడు. అతని తండ్రి ధనుంజయరావు వీరవల్లి లోని లింగమనేని రాజారావు వాటర్ ప్లాంట్ ను అద్దెకు తీసుకొనిని నడిపిస్తున్నాడు. బుధవారం అతని తండ్రి పని మీద బయటికి వెళ్లడంతో రాకేష్ వాటర్ ప్లాంట్ లో ఉన్నప్పుడు తన మోటో మోడల్ ఫోన్ ను, 10 వేలు నగదు టేబుల్ పై ఉంచాడు. అదే సమయంలో వీరవల్లికి చెందిన లంక రమేష్ వాటర్ ప్లాంట్ లోకి వచ్చి ఉద్దేశ పూర్వకంగా ఫోన్, 10 వేలు డబ్బు తీసుకుని వెళ్ళిపోయాడు. వాటర్ ప్లాంట్ సిసి కెమెరాలో ఘటన రికార్డ్ అయినదని రిపోర్టులో పేర్కొన్నాడు. లంక రమేష్ ను విచారించి డబ్బులు ఫోన్ ఇప్పించాలని కోరాడు. ఎస్ఐ కేసు విచారిస్తున్నారు.

పంట నష్టం నమోదుకు మరో అవకాశం : ఎఒ

ప్రజాశక్తి.చల్లపల్లి : ఆకాల వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్టం వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మళ్లీ అవకాశం కల్పించినట్లు చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి జి. సాయిసింధు తెలిపారు. గ్రామాల్లో పంట నష్టం జరిగి నష్టపరిహారం అందని వారు, స్థానికంగా తమపేరు నమోదు చేయలేదని అభ్యంతరాలు వ్యక్తం చేసే రైతులు గ్రామ వ్యవసాయ సంచాలకులకు(వీఏఏ) మరోసారి తమ వివరాలు అందించాలని కోరారు. ఈ నెల మూడవ తేదీ వరకు పంట నష్టం వివరాలు నమోదుకు అవకాశం ఉందన్నారు. చల్లపల్లి మండలం మాజేరులో ప్రత్యేక బందం పర్యటించి రైతుల అభ్యంతరాలపై పరిశీలన చేసి అర్హులైన రైతుల వివరాలు నమోదు చేస్తుందన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

ఉయ్యూరులో...

గుడివాడలో...

మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక భాస్కరపురం వద్ద గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ ప్రధాన కారదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచం లోని అనేక దేశాలలో యుద్ధ వాతావరణం నెలకొని వున్న ప్రస్తుత తరుణం లో గాంధీజీ భోదించిన అహింస, శాంతి సిద్ధాంతాలు కు మరింత ప్రాముఖ్యత సంతరించు కుందన్నారు. యూనియన్ నాయకులు జె. సుధాకర్, డి. వాసు,స్వామినాద్, ఏ.శ్రీనివాసరావు,వై. జి. కష్ణ ప్రసాద్, పి.నాగయ్య, ఎల్ ఐ సి ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెడన :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, తాసిల్దార్ కార్యాలయంలో డిటి అనిల్ కుమార్ ఆర్ ఐ మణికుమార్లు, అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంచారు. అలాగే బల్లిపర్రు, కాకర్లమూడి, మడక, నందమూరు, జింజరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచులు జోగి నాగ వరలక్ష్మి, పరసా లక్ష్మి కామేశ్వరరావు, పరసా నరసింహారావు, జోగి వెంకటలక్ష్మి పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మహాత్మా గాంధీ భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. బుధవారం గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీ విగ్రహానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి ఇవాళ అర్పించారు, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మతి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ సర్పంచ్ ది డ్ల జానకి పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు గాంధీజీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతి దేవి, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ , ఎంపిటిసి తోట గణేష్ తదితరులు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం ఉయ్యూరులోని ఐదో వార్డులో గాంధీ చిత్రపటానికి ఐద్వా నాయకురాలు బి. కీర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నేటి సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని గాంధీజీ కన్న కలలు నేటి ప్రభుత్వాలు విస్మరించి విఫలమయ్యాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు నిమ్మది నాగమణి, కెవిపిఎస్ నాయకురాలు నిమ్మది ప్రశాంతి, డప్పు కళాకారుడు జీడి మల్లేష్ ,ఇరుగు సరళ ,బి వేదమ్మ ,ఎం వీరమ్మ సరస ,లక్ష్మి, శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉయ్యూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కౌన్సిలర్ పలియాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు జంప శ్రీనివాస్, బాబు, మీసాల అప్పలనాయుడు పాల్గొన్నారు. అలాగే ఏజీఅండ్ఎస్ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ సత్తార్, కార్యదర్శి పూర్ణ, నేరెళ్ల వేణుగోపాల్, కుటుంబరాజు తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధులు నేరెళ్ల తేజ, నూకల సాంబశివరావు, ఇస్మాలు ఎల్, కిషోర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో దినవహి ఫణి శ్రీనివాస్ జ్ఞాపకార్థం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవర శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తన క్యాంప్ కార్యాలయంలో నివాళులు అర్పించారు. దొంతు చిన్న, ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, మద్దినేని వెంకటేశ్వర రావు, పడమటి రంగారావు, తంగిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.అలాగే మండల పరిషత్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీడీవో సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరు లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్ద బుధవారం గాంధీజీ విగ్రహానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ తమ్మన ఉమామహేశ్వరరావు నివాళులు అర్పించారు. వాసవీక్లబ్ ప్రెసిడెంట్ నంబూరి శివన్నారాయణ , కార్యదర్శి నున్నా కిరణ్ , దేవస్థానం చైర్మన్ తాడికొండ ఉదయ సూర్య సుధాకర్ , మండల ఆర్యవైశ్య సంఘాధ్యక్షులు కొత్త శేష శ్రీనివాసరావు , కార్యదర్శి తాడికొండ బాలాజీరావు , కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** జాతి పిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి వడ్లమూడి సరోజినీ, తహశీల్దార్ జె విమలా కుమారి, డాక్టర్ వాణి, డాక్టర్ భవాని గ్రామ సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు , కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి చల్లపల్లి :** స్థానిక స్థానిక గాంధీ స్మృతి వనంలో గాంధీ విగ్రహానికి, నారాయణరావు నగర్ కాలనీలోని గాంధీ విగ్రహానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, విజయ అకాడమీ ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు, తమ్మన ప్రసాద్, తమ్మన సతీష్, కొల్లిపర మధు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక మున్సిపల్ కార్యాయలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ మండపంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదుర్‌శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, సభ్యులు అజయ్‌కుమార్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల పంచాయతీ వద్ద గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కృష్ణాజిల్లా ఎండూరి విచ్చేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెక్క చంద్రశేఖర రావు, భవిరిశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పోరంకిలో గాంధీజీ చిత్రపటానికి పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర్ బాబు తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొడాలి సురేష్ గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలోని స్తానిక గాంధీ బొమ్మ సెంటర్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ నివాళులర్పించారు. కోనపురెడ్డి వీరబాబు, ఇల్లూరి లీలా కష్ణ, అంగర రంగనాథు, బొర్ర కాశి, గోపాలకష్ణ పాల్గొన్నారు

అవనిగడ్డలో...

ప్రతిజ్ఞ చేస్తున్న యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు

యుటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల, వీరులపాడు మండలాల యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని యాప్‌లు, ఆన్లైన్ వర్క్ తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 117 జిఒను తక్షణమే రద్దు చేయాలని ప్రాథమిక పాఠశాలను కాపాడాలన్నారు. ఉపాధ్యాయులందరూ ఓటర్లుగా సత్వరమే నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం కంచికచర్ల వీరులపాడు మండలాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరులపాడు యుటిఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా జి.రవిబాబు అధ్యక్షులుగా నాగేశ్వరరావు గుప్తా, ప్రధాన కార్యదర్శిగా కె.ప్రభాకర్ రావు ఎన్నికయ్యారు. కంచికచర్ల యుటిఎఫ్ గౌరవాధ్యక్షులుగా వి.సుందరరావు అధ్యక్షులుగా యస్.చలపతిరావు ప్రధాన కార్యదర్శిగా మేరుగు రామారావు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన రెండు మండలాల కార్యవర్గ సభ్యులతో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రమణయ్య పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.హరిప్రసాద్, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వకోశాధికారి కె.సంజీవరెడ్డి, రెండు మండలాల్లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగులు, ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : టిడిపి తెలుగు మహిళా సీనియర్ నాయకులు కామసాని సుగుణ జన్మ దినోత్సవం సందర్భంగా బుధవారం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, సబ్ జైలులో ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. నందిగామ గాంధీ సెంటర్ కామసాని సుగుణ జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్చుకోవాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతో పాటు సరైన సమయంలో వ్యాధిని గుర్తించి మారుతున్న జీవన శైలికి అనుగుణంగా సరైన వైద్యం పొందాలని ఆరుష్ రుమటాలజీ, ఇమ్యూటాలజీ క్లినిక్ డాక్టర్ యోగిత సూచించారు. బందర్ రోడ్డు తులసి నగర్ గడ్డం రత్తయ్య వీధిలో కీళ్ల నొప్పులతో బాధపడే వారి కోసం ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ టెస్ట్, రుమటాలజీ టెస్ట్, తదితర

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ యోగిత

వాటిపైనా ఆరుష్ రుమటాలజీ ఇమ్యూటాలజీ క్లినిక్ వారు ఉచిత వైద్య శిబిరం బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోగిత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో 30 సంవత్సరాలు పైబడిన వారిలో సుమారు 40శాతం మంది మోకాళ్ళ నొప్పుల సమస్యతో బాధపడుతున్నారన్నారు. మోకాళ్ళ నొప్పులు ఎందువల్ల వస్తాయో ప్రజలకు వివరించడంతోపాటు, వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచేందుకే ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తులసి నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది ఈ వైద్య శిబిరానికి వచ్చి వైద్య సేవలు పొందటతోపాటు ఉచితంగా మందులు పొందారనీ చెప్పారు. స్థానికల నుండి ఈ వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించిందన్నారు.

సనాతన ధర్మంతో సమాజం తిరోగమనం

డాక్టర్ సమరం

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : సనాతన ధర్మం అంటే అభివృద్ధి, పురోగతి కాదని అది మనిషిని వెనక్కి మళ్లించేదేనని అలాంటి సనాతన ధర్మం ఈదేశానికి అవసరం లేదని, రాజ్యాంగమే మనందరి మార్గం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమతామార్గమా..? సనాతన ధర్మమా..? అనే అంశంపై బుధవారం సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా పాల్గొన్న డాక్టర్ సమరం మాట్లాడుతూ శాశ్వత సిద్ధాంతం పేరుతో శూద్రులను మనుషులుగా చూడని ధర్మం సనాతన ధర్మం అన్నారు. మహిళలను అణగారిన వారిని మరింత అణిచివేసే సిద్ధాంతాలను ఈసనాతన ధర్మం పాటిస్తుందన్నారు. ఇదిప్రగతికి మార్గం కాదని అన్నారు. విశ్రాంత ఆచార్యులు ఎం.సి.దాస్ మాట్లాడుతూ సమతా మార్గం అంటే మనిషి మనిషిగా బ్రదకాలి అదే మన ధర్మం అన్నారు. ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ సదస్సుకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో గాంధీ కన్న కలలను దూరం చేయడానికి నేడు రాజకీయనాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సర్వోదయ ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ జి.వి.మోహన్ ప్రసాద్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బాధ్యులు మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ నుండి విడివడి మతంలో రాజకీయాలు చేరి ఒకరినొకరు ద్వేషించుకునే స్థితికి దిగజారామని అన్నారు. గాంధీ ఫౌండేషన్ ఆర్ఆర్ గాంధీ, నాగరాజన్, ఎంబివికె బాధ్యులు టి.క్రాంతి, రిటైర్డ్ లెక్చరర్ స్వాములు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ఫార్మాలో కార్మికులకు గాయాలు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం - బాధితులను పరామర్శించిన సిపిఎం, సిఐటియు నాయకులు

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణ సమీపంలోని ఆటోనగర్ లో గల ఎస్ ఎస్ ఫార్మా కంపెనీలో 4 రోజుల క్రితం కంపెనీలో మల్కాపురం గ్రామానికి చెందిన మడుపల్లి వేణు, వడ్డేబోయిన గోపి అనే ఇరువురు రోజువారి కూలీకి ఫార్మా కంపెనీకి వెళ్లారు. వీరితో కంపెనీ యాజమాన్యం మొదట కెమికల్ బ్యాగులు, ఆ తర్వాత ఐస్ బాక్స్ లను ఫ్యాక్టరీలో కింద నుండి పై ఫ్లోర్‌కు తీసుకువెళ్లారు. అనంతరం ఫ్యాక్టరీ నుండి ఇంటికి వెళ్ళిన తర్వాత ఇరువురు కార్మికులకు ఒంటిపై దురదలు వచ్చాయి. దీంతో గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ వద్దకు వెళ్లి మూడు రోజులు పాటు చికిత్స పొందారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో బుధవారం జగ్గయ్యపేటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్సకోసం చేరారు. విషయం తెలుసుకున్న సిపిఎం జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి ఎస్.నాగమణి, సిపిఎం నాయకులు రావెళ్ల శేషు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్‌మియా, సిఐటియు నాయకులు ఎస్.రామనాదం చికిత్స పొందుతున్న హాస్పటల్ వద్దకు వచ్చి కార్మికులను పరామర్శిం చారు. అనంతరం మండల తహశీల్దార్ నాగరాజుకు కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, కార్మికులు కోలుకునేంతవరకు వారి కుటుంబానికి జీవనాధారం కల్పించాలని, ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధితుడిని పరామర్శిస్తున్న దృశ్యం

గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

ఎస్ఎస్ ఫార్మాలో గాయపడిన ఇద్దరు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 4 రోజుల క్రితం పట్టణ సమీపంలోని ఆటోనగర్‌లో గల ఎస్ఎస్ ఫార్మా కంపెనీలో పనిచేయటానికి వెళ్ళిన ఇద్దరు కార్మికులకు కెమికల్ పౌడర్ లోడింగ్, అన్ లోడింగ్ వల్ల చేతులు, కాళ్ళు, గొంతులో బొబ్బలు వచ్చి తీవ్రంగా గాయపడ్డారన్నారు. యాజమాన్యం కనీస భద్రతా చర్యలు లేకుండా కార్మికులతో కంపెనీలో పనులు చేయించడం వల్ల కార్మికుల తీవ్ర అనారోగ్యం పాలయ్యారన్నారు. ఫ్యాక్టరీస్ శాఖ వెంటనే తనిఖీ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మున్సిపల్ టీచర్ల సమస్యల పరిష్కారానికి దీక్ష

దీక్షలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మున్సిపల్ టీచర్ల సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన హైస్కూల్లో ఉన్న ఎస్జీటీ పోస్టుల అప్ గ్రేడేషన్, మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు ,19 సంవత్సరాలు నుండి జరగని బదిలీలు వంటి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం మున్సిపల్ సమస్యల మీద దృష్టి సారించాలని అన్ని మున్సిపల్ కేంద్రాల్లో అక్టోబర్ 2న సత్యాగ్రహ దీక్ష చేస్తున్నామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాని పక్షంలో అక్టోబర్ 17న అన్ని జిల్లాల డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ మున్సిపల్ స్కూల్స్‌లో టీచర్ల కొరత ఎక్కువగా ఉందని, మున్సిపల్ స్కూల్స్‌లో ఉన్న ఎస్‌జిటి, పండిట్ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ 2022 వరకు మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్న మున్సిపల్ విద్యను, విద్యా శాఖకు అప్పగించిన తర్వాత టీచర్ల పి.ఎఫ్ అకౌంట్ లేని పరిస్థితి వచ్చిందన్నారు. పిఎఫ్ అకౌంట్లు లేక పోవడం వల్ల ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము లు నిల్వ, డ్రా చేసుకోలేని పరిస్థితి వచ్చిందని మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ అకౌంట్ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, జిల్లా సహధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఎ.అనంత్ కుమార్, సుదానంద్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.లింగారెడ్డి సీనియర్ నాయకులు కె.మల్లికార్జున్ రెడ్డి, సిటీ నాయకులు బి.సుబ్బా రెడ్డి, ఎం.జగన్మోహన్‌రావు, జి.విజయ లక్ష్మి, జి.వెంకటేశ్వర రావు యోగేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

సొంతింటికల నిజం చేసేందుకు సన్‌సిరి

ఎమ్‌డి భాష్యం రాజేష్



ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నిజం చేయాలనే ఉద్దేశంతో సన్‌సిరి ప్రాజెక్ట్సు ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతన వెంచర్లను ఏర్పాటుచేసినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ రాజధాని ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ ప్రతి ఒక్కరూ ఇంటిని కొనుక్కోవాలని అనుకుంటున్నారని అటువంటి వారిని అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో ఇంటిని అందించాలనే ఉద్దేశంతో కంతేరు వద్ద 'దిప్రస్టేజ్' పేరుతో నూతన వెంచర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎపి సిఆర్‌డిఎ అప్రూవ్డ్ ప్రాజెక్టుగా రూపకల్పన చేశామని మూడు ప్రీమియం ప్రాజెక్టులను అందిస్తున్నామని, 100 శాతం వాస్తుకు అనుగుణంగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో లగ్జరీ అపార్టుమెంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు. అవుట్‌డోర్ జిమ్, కిడ్స్ ప్లే ఏరియాతో పాటు వాటర్‌ఫౌంటెయిన్, వాకింగ్ ట్రాక్, క్రికెట్ ప్రాక్టిస్ నెట్ కూడా ఉంటాయని తెలిపారు లే అవుట్ చుట్టూ ఫెన్సింగ్‌తో పాటుఅన్ని రకాలైన సౌకర్యాలుకల్పించినట్లు తెలిపారు.

ది క్యాపిటల్ వెంచర్...

పెద పరిమిలో ది క్యాపిటల్ పేరుతో నూతనవెంచర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇక్కడ కూడా అన్ని రకాలైన సౌకర్యాలతో పాటు పూర్తి స్థాయి వాస్తు ప్రకారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ విల్లాస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీ, 40 అడుగుల సిసి రోడ్డు అండర్‌గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, చుట్టూ పచ్చని వాతావరణం కనిపించేలా చెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొల్యూషన్ ఫ్రీ ఎన్విరాన్‌మెంట్‌గా ఉంటుందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సౌకర్యం కూడా ఉందని తెలిపారు. 19 ఎకరాలలో లే అవుట్ ఆదని 208 విల్లా ప్లాట్స్, 20కిపైగా లగ్జరీ అపార్టుమెంట్ కూడా ఉందని తెలిపారు.

తాడికొండలో ది ఐకాన్ ...

తాడికొండలో ది ఐకాన్ ప్రాజెక్టును కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రీమియం విల్లాస్‌తో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. 15.5 ఎకరాలలో ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు తెలిపారు. 187 విల్లాస్ ప్లాట్స్ ఏర్పాటుచేశామని, 20కిపైగా అపార్టుమెంట్లు ఉన్నాయని తెలిపారు. ఎపిసిఆర్‌డిఎ అప్రూవ్ అనుమతితతో రూపొందించినట్లు తెలిపారు. బ్యాంకు లోన్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. వివరాలకు సన్‌సిరి ప్రాజెక్టు వారి కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

వర్షంతో రైతన్నల హర్షం

ప్రజాశక్తి-గన్నవరం: నెర్రలు కొట్టిన వరి పొలాలకు బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో జీవం వచ్చి మేలు జరిగిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు కుంభవష్టి కురిసింది. అదే విధంగా రాత్రి 7 గంటల ప్రాంతంలో వర్షం పడింది. మొన్నటి వరకు వరదతో పంట పోగా మిగిలిన దానిని కాపాడుకునేడుకు నానా తంటాలు పడుతున్నారు. ఎండలకు తోడు సాగునీటి కొరత రావడంతో పొలాలు నెర్రలు కొడుతున్నాయి. కాలువలు కట్టి వేయడంతో నీటి కోరట వెంటాడుతోంది. కళ్ల ముందే వరి పంట నీరు లేక బీటలు మారిపోవడంతో రైతు కంట కన్నీరు కారుతోంది. వేల రూపాయలు పెట్టుబడి చేతికి వస్తుందని నమ్మకం లేకుండా పోతుంది. సాగునీటి కోసం 2 వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో నెలకొన్న దుస్థితి. వారం రోజులుగా ఎండలు తీవ్రత



నీరు లేక ఎండిన వరి పంట (ఫైల్)

ఎక్కువగా ఉండడంతో పొలాల్లో సాగునీటి కొరత ఏర్పడింది. కాలవల్లో నీరు రాకపోవడంతో నీటి కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఒక ఎకరాకు సాగునీరు పెట్టేందుకు ఐదు వేల నుంచి 6 వేల ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఇలాగైతే అప్పుల తిప్పలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో సగం మెట్ట ప్రాంతంగాను మరో సగం డెల్టా ప్రాంతంగాను ఉంది. ఈ ఏడాది తగినంత వర్షాలు లేకపోవడంతో పాటు కాలవలలో నీరు విడుదల చేయలేదు. దీంతో వరికి నీరు అందక ఎండిపోతున్నాయి. గన్నవరం మండలంలో ఏడాది 16 వేల ఎకరాల్లో వరి సాగు అయింది. ఉంగుటూరు మండలంలో 17 వేలు, బాపులపాడు మండలంలో 16 వేల ఎకరాల్లో వరి సాగయింది. వరదల వల్ల సగం దెబ్బతింది. మిగిలిన దానిని కాపాడుకోవడం కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రైతులు పెట్టుబడులు భరించలేక ఈసారి ఎక్కువ భాగంలో వరి వెదజల్లే విధానం పాటించారు. ఏలూరు కాలువకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేసే పరిస్థితి లేదు. దీంతో శివారు పొలాలకు నీరు లేక బెట్ట కొట్టి పంట చేతికి వస్తుందనే పరిస్థితి లేదు. ఇక మెట్ట గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. ఎకరానికి 15 వేల నుంచి 16 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. వీరపనేని గూడెం, బిబి గూడెం, గొల్లనపల్లి, గోపవరపు గూడెం, చిక్కవరం, సావర గూడెం,వీరవల్లి, ఆత్కూర్, కేసరపల్లి, సావారిగూడెం, బుద్ధవరం, బూతిమిల్లిపాడు, బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏలూరు కాల్వకు పూర్తిస్థాయిలో నీటి విడుదల చేస్తేనే పంటను బతికే పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా పట్టిసీమకు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని నిరసన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ,ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏఐటీయూసీ ఆద్వర్యంలో బుధవారం స్థానిక చిలకలపూడి గాంధీ విగ్రహం వద్ద మాస్క్ లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తూ పారిశ్రామిక రంగాన్ని ప్రైవేటీకరణ చేసి ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రైవేటు వాళ్లకి దోచిపెడతానికి ప్రయత్నిస్తుందన్ని ప్రభుత్వ నిర్ణయాన్ని సిఐటియు కచ్చితంగా అడ్డుకొని తీరుతుందన్నారు. తొలగించిన నాలుగువేల మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎఐటియుసి నాయకులు తాతయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్రభుత్వం సొంత గనులను కేటాయించాలని, పరిశ్రమలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను తొలగింపు మానుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు కే వి గోపాల్ రావు, మాజేడి శ్రీనివాస రావు, బి సుబ్రహ్మణ్యం ,టీ చంద్ర పాల్, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు జమల్ల పోలు, సంజీవరావు, ఒడుగు గంగాధరరావు, పి నాగయ్య పాల్గొన్నారు

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ : మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా యుటిఎఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సత్యాగ్రహదీక్షలను నిర్వహించారు. ఈ దీక్షలను మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్‌ను ఏర్పాటు చేయలేదన్నారు. పిఎఫ్ కింద రికవరీ చేస్తున్న డబ్బు ఇంత వరకు ఉపాధ్యాయుల ఖాతాలకు జమచేయలేదన్నారు. జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరిగా బదీలీలు, పదోన్నతులు నిర్వహించడం లేదన్నారు. పట్టణ శివారులో ఉన్న విద్యార్థులకు నూతన పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులకు ఎంఇఓ, డిఇఓలుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిచాలని లేని పక్షంలో తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తామన్నారు. యుటిఎఫ్ చేస్తున్న దీక్షలకు సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నీలం ప్రభాకార్, జిల్లా కార్యదర్శి ఎంవి వరలక్ష్మీ, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.చంద్రశేఖర్, కె.సతీష్‌కుమార్, యూనియన్ సభ్యులు ప్రమీల, శకుంతల, శైలజా, లోలాక్షి, శివపూర్ణిమ, వందన, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహదీక్షలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

బదిలీ అయిన ఉద్యోగులను సత్కరిస్తున్న దృశ్యం

ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-పెడన : ఉద్యోగరీత్యా ప్రజలకు సేవ చేయడంలో ఎంతో నిష్పక్షపాతంగా సేవలందించారని సర్పంచ్ పరసా నరసింహారావు బుధవారం అన్నారు. సాధారణ బదిలీలలో భాగంగా నందమూరు పంచాయతీకి చెందినకార్యదర్శి వార్త అనురాధ, వీఆర్వో పరసా కిషోర్ బాబు, లైన్మెన్ గంజాల వెంకటేశ్వరరావు, గ్రేడ్ 5 రాజులపాటి వెంకట శివ నాగేశ్వరరావులు పలు చోట్లకు బదిలీ బదిలీపై వెళ్లారు. దీనిని పురస్కరించుకుని పంచాయతీ కార్యాలయం వద్ద వీరికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలను అందజేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పరసా నరసింహారావు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాలతో కళా ప్రదర్శనలు : మంత్రి అభినందనలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జాతిపిత మహాత్మా గాంధీ ఆలోచన విధానాలు అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆప్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నగరంలోని నోబుల్ కళాశాలలో ఏర్పాటుచేసిన వ్యర్థాలతో 800 కళా ప్రదర్శనలను మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలిసి సందర్శించారు. కళాకతులు చాలా బాగున్నాయని మంత్రి, కలెక్టరు విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మచిలీ పట్నం బీచ్ ఫెస్టివల్ ను కూడా నిర్వహించి అందులో ఇటువంటి వ్యర్థాలతో కళా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తామన్నారు. కళాకతులను మరింత అద్భుతంగా తయారు చేయవచ్చున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఉత్తమ కళాకతులు ప్రదర్శించిన వారిలో ప్రథమ ద్వితీయ తతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు పాఠశాలలను మంత్రి ప్రకటించారు. ఒక్కో స్థానంలో ఇద్దరేసి విద్యార్థులను ఎంపిక చేశారు. మొదటి బహుమతి కింద 25 వేల రూపాయలు లేడీయంప్తిల్ , అవనిగడ్డ పాఠశాలలకు చెందిన విద్యార్థులు షేక్ అబీద, శాకం మహేష్ లకు దక్కింది.రెండవ బహుమతి కింద 20 వేల రూపాయలు రెండు మచిలీపట్నం కేకేఆర్ గౌతమ్ పాఠశాలల విద్యార్థులైన పి ఎస్ ఆర్ విశ్వనాథ్, ఆర్ ఈశానిలకు దక్కింది. మూడో బహుమతి కింద 15 వేల రూపాయలు కానూరు జడ్పీ హైస్కూల్, కోడూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులైన సబీహా, నాగ తనిషాలకు దక్కింది. విజేతలైన విద్యార్థులకు మంత్రి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి తహేరా సుల్తానా కళాశాల ప్రిన్సిపాల్, ఎర్నెస్ట్, సర్వ శిక్ష ఎపిసి శ్రీరాముల నాయక్ , ఏడి మనోహర్ నాయక్ డిప్యూటీ ఈవో పద్మారాణి పాల్గొన్నారు.

కళాకృతులు పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



నేటి నుంచి కొండాలమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 3వ తేదీ నుండి 12 వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలిపారు. 3వ తేదీ గురువారం ఉదయం .8.54ని.నిముషాలకు కలశ స్థాపన కార్యక్రమంతో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ఉత్సవాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవాల విజయవంతంపై దేవస్థానం అర్చకులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జలధీశుని దర్శించుకున్న హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామం లోని శ్రీ బాల పార్వతీ సమేత జలధీశ్వర స్వామి వారిని రాష్ట్ర హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి అడిషనల్ డీజీ కుమార్ విశ్వజిత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆయనకు ఆలయ మర్యాదలతో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ దేవాలయ శేష వస్త్రం, దేవాలయ ప్రతిమ అందించారు. ఆలయ అర్చకులు చావాలి కృష్ణకిషోర్ పూజాలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. డీజీతో నాగాయలంక ఎస్ ఐ రాజేష్, పోలీస్ శాఖాధికారులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేనేత మగ్గాల్లోకి నీరు చేరి ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికుల కుటుంబాలకు ఉత్తర అమెరికా పద్మశాలీ అసోసియేషన్, అఖిల భారత పద్మశాలీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 200 చేనేత కుటుంబాలకు రూ.5 లక్షల విలువైన నిత్యావసరాలను బుధవారం పంపిణీ చేశారు. ఘంటసాల గ్రామంలోని ఏపీ పద్మశాలీ సంఘం జనరల్ సెక్రటరీ అందె జగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందిగట్ల స్వామి మాట్లాడుతూ నాపా సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో సంఘీయుల అభివద్ధికి కృషి చేస్తానన్నారు. ఏపీ పద్మశాలి సంఘం కన్వీనర్ జీవీ నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత సంఘాల బలోపేతంగా ఉండటం వల్ల మనకు విపత్తులు వచ్చినప్పుడు మనలను ఆదరించడానికి పూర్తిగా సహకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ జగదీష్, అఖిల భారత పద్మశాలి సంఘం ఇంజినీరింగ్ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్కా వేణుమాధవ్, ఉడతా చిత్తరంజన్ సాయి, గుత్తికొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం తెలంగాణా మద్యం తరలిస్తున్న మంగిశెట్టి రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు కంచికచర్ల ఎక్సైజ్ సిఐ అస్రఫన్నీసా తెలిపారు. వారికి అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి జుజ్జూరులో వాహనాలు తనీఖీ చేస్తుండగా స్కూటీపై తరలిస్తున్న తెలంగాణా 42 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

స్కూల్ గేమ్స్‌లో విద్యార్థినుల సత్తా

ప్రజాశక్తి - తిరువూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయిలో మల్లెల విద్యార్థినులు సత్తా చాటారు. గత నెల 29, 30 తేదీలలో తిరువూరు జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో జరిగిన తిరువూరు నియోజకవర్గ ఆటల పోటీలో మల్లెలలోని శ్రీనన్నక నరేంద్ర ధనలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉమ్మడి కృష్ణా జిల్లాకు పలు క్రీడా అంశాల్లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీధర్ బుధవారం తెలిపారు. కబడ్డీలో 9 మంది, ఖోఖోలో 13 మంది, అథ్లెటిక్స్ విభాగంలో ఐదుగురు ఎంపికయ్యారని చెప్పారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు తుమ్మూరి వెంకటేశ్వరరెడ్డి క్రీడా పరికరాలకు రూ.5వేలు విరాళం అందించారు.

సెలవురోజు పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని దర్మవరపాడు తండా రాంకో సిమెంట్ కర్మాగారంలో గల శ్రీమతి సేతురామమల్ విద్యామందిర్ స్కూల్ యాజమాన్యం గాంధీ జయంతి నేషనల్ పబ్లిక్ హాలిడే సందర్భంగా స్కూల్ తెరచి పిల్లలకు విద్యను బోధిస్తున్నారని సమాచారం మేరకు ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు పరిశీలించి విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు బుధవారం స్కూల్‌ని పరిశీలించగా విద్యార్థులకు అటెండెన్స్ లేకుండా సుమారు 940 మంది విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని గమనించిన ఎంఇఒ శ్రీమతి సేతురామమల్ విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యంపై విద్యా హక్కు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వీరిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుమారు రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మధు మాట్లాడుతూ ప్రైవేటు కళాశాల, పాఠశాల యాజమాన్యం వారు సెలవు దినం ప్రకటించి సహకరించాలని కోరారు.

అకడమిక్ పోటీల్లో 'సెయింట్ థామస్' ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని ది డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘంచే నిర్వహించబడిన అకడమిక్ పోటీలలో సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన 12 మంది విద్యార్థులు మెమెంటోలు, సర్టిఫికెట్లు, ప్రత్యేక బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజు డేవిడ్, టీచర్స్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను, ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, ప్రభాకర్ , విద్యార్థులకు బహుమతులు అందచేసారు.

ట్రావెల్ బస్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తిరువూరు : ట్రావెల్ బస్ ఢీకొని బైకిస్టు మృతి చెందిన సంఘటన తిరువూరు మండలం, కాకర్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామానికి చెందిన ఉయ్యూరు సాయికృష్ణ తిరువూరులోనే కొంతకాలం నుండి ఉంటూ బైపాస్ రోడ్డులోని టైప్ టీ స్టాల్ పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి తన బైక్‌పై తిరువూరు నుంచి విజయవాడకు వెళ్తుండగా కాకర్ల గ్రామంలో విజయవాడ నుండి జగధల్ పూర్ వెళ్తన్న ప్రయివేటు ట్రావెల్ బుస్సు వేగంగా వస్తూ 10.30 గంటల సమయంలో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న సిఐ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని బస్సును స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

ఉపాధి హామీ పనులతో అభివృద్ధి

ప్రజాశక్తి - తిరువూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని ఆంజనేయపురం సర్పంచ్ మామిడి కుటుంబరావు అన్నారు. మండలంలోని ఆంజనేయపురంలో సర్పంచ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ బుధవారం నిర్వహిం చారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రామంలో చేపట్ట బోయే పనుల గురించి చర్చించారు. ఉపాధి హామీ బడ్జెట్, పనిదినాలు, రోజువారి వేతనాలు, అంచనాలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పండ్ల తోటల పెంపకం పంట పొలాల అభివద్ధి తదితర అభి వద్ధి పనులపై ఆసక్తి ఉన్న రైతులు తదుపరి గ్రామస భలో తమ అభిప్రాయాలను తెలియజేయాలని సర్పంచ్ కోరారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తేనే నరేంద్ర, వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి గాంధీ, టి ఎన్ టి యు సి అధ్యక్షులు తుమ్మలపల్లి పుల్లారావు, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, అంగన్వాడీ కార్య కర్త లలిత, అల్లరి కష్టయ్య, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయ కులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వరద బాధిత కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. వంకదారు రంగయ్య, శకుంతల విద్యానిధి ఛైర్మన్ వంకదారు వాసుదేవరావు ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కేబీఎన్ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు.

వరద మృతుల కుటుంబాలకు నేటికీ అందని సాయం: బాబూరావు

బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న బాబూరావు, తదితులు (చిత్రంలో పోలినాయుడు ఫైల్)

ప్రజాశక్తి - విజయవాడ : వరదల్లో మృతి చెందిన ముఠా కార్మికుడు పోలినాయుడి కుటుంబంతో పాటు ఇతర కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి, ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు డిమాండ్ చేశారు. ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికుల వద్ద నుంచి వసూలు చేసిన రూ.55 వేల ఆర్థిక సహాయాన్ని సిహెచ్.బాబూరావు, సిపిఎం, సిఐటియు నేతలు ఎం.సీతారాములు, సూరి, బి.రమణరావు, కె.దుర్గారావు చేతుల మీదుగా పోలినాయుడు కుటుంబానికి బుధవారం అందజేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఇప్పటికైనా వరదలలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షలు ఇవ్వాలని, పాతిక లక్షలకు పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు. బుడమేరు వరదలలో న్యూ రాజరాజేశ్వరి పేటలో నివసిస్తున్న ముఠా (హమాలీ) కార్మికుడు కరుభుక్త పోలినాయుడు సెప్టెంబర్ ఒకటవ తేదీన కొట్టుకుపోయాడని, కుటుంబ సభ్యులు పోలినాయుడు ఆచూకీ కోసం అధికారులకు పదే పదే విజ్ఞప్తి చేసినా, వారి నుంచి స్పందన కొరవడిందన్నారు. ఎట్టకేలకు 15 రోజుల తర్వాత సెప్టెంబర్ 15వ తేదీన మతదేహం సమీపంలోనే లభ్యమయ్యిందన్నారు. ఆ కుటుంబానికి సహాయం అందలేదని విమర్శించారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట ఎస్ఐ రామకృష్ణకు అందిన సమాచారం మేరకు స్థానిక ఊరు బయట పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వారి నుండి రూ.9,080లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నిత్యావసర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన 350 వరద బాధితులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు నిత్యావసర వస్తువుల కిట్లను బుధవారం పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ వి.ఆర్.కె నగర్ మహిళ, ప్రజా వైద్యశాల, కొండపల్లి, హ్యాపీ ఫ్యామిలీ కుటుంబ సభ్యుల సంయుక్త సౌజన్యంతో గాంధీ జయంతిని పురస్కరించుకుని కిట్లు అందజేశారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 42వ డివిజన్ పరిధిలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన బెన్నా బత్తుల పార్వతి (49) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎంఎల్ఎ కార్యాలయ సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద అయినటువంటి బెన్నా బత్తుల పార్వతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని బిజెపి 42వ డివిజన్ అధ్యక్షులు బి సోమేశ్వరరావు ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా ఆయన సూచన మేరకు కార్యాలయ సిబ్బంది సాయం అందజేశారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 24 ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 24 ఎఫ్ఈని విడుదల చేసినట్లు శామ్‌సంగ్ ఏరియా ఇన్‌ఛార్జి కె. ఎస్.ఆర్.రావు తెలిపారు. నగరంలోని శామ్‌సంగ్ స్టోర్ నందు బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఏఐ అధారిత ప్రోవిజువల్ ఇంజిన్ శక్తివంతమైన గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ, గెలాక్సీ ఏఐ యొక్క ఫోటో అసిస్ట్ ఫీచర్లు కలిగిఉంటుందని తెలిపారు. 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్2ఎక్స్ డిస్‌ప్లే, దీర్ఘకాలిక పనితీరు అందించే బ్యాటరీ ప్రత్యేకత అన్నారు. శక్తివంతమైన ఎక్సినోస్ 2400 సిరీస్ చిప్‌సెట్‌తో ప్రయాణంలో గేమింగ్స్ కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

పనులు గుర్తించేందుకు గ్రామ సభ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గానూ పనులను గుర్తించేందుకు బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. మండల కేంద్రమైన రెడ్డిగూడెంలో సర్పంచ్ మల్లాది రాణి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో లో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు.

పలుచోట్ల గాంధీ, శాస్త్రి జయంతి

వన్‌టౌన్‌లోని గాంధీ దేవాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

జిల్లా వ్యాప్తంగా జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పలు పార్టీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ చిత్రపటాలకు, ఆయా ప్రాంతాల్లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు, అధికారులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - మైలవరం : సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి ఆర్ రమేష్ బాబు, మండల నాయకులు సిహెచ్ సుధాకర్, కె.దేవేంద్రనాథ్, పాల్గొన్నారు. **గంపలగూడెం :** కాంగ్రెస్ మండలం అధ్యక్షులు ఎడ్లపల్లి రామకష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. **రెడ్డిగూడెం :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, రెడ్డిగూడెం సర్పంచి మల్లాది రాణి, తదితరులు పాల్గొన్నారు
వన్‌టౌన్ : విజయవాడ పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకలు, గాంధీ దీక్షల మాల విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ మహాత్ముని సిద్ధాంతాలను ప్రపంచమంతా గుర్తించి, గౌరవిస్తుందని అన్నారు. ప్రముఖ గాంధీయవాది ఉప్పులూరి లక్ష్మీనారాయణ, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన హనుమ, తమ్మిన సోనియా, ప్రముఖ వ్యాపారవేత్త తమ్మిన మారుతి, డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బి.వసంత్ కుమార్, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, సభ్యులు పాల్గొన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కస్తూరి సీతారామయ్య స్కూలు వద్ద బుధవారం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత గాంధీ విగ్రహానికి కెపివిఎస్ పశ్చిమ నగర కార్యదర్శి కె మోజెస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ స్వాతంత్ర కోర్టు దేశ ఐక్యత కొరకు అంటరానితనాన్ని వ్యతిరేకంగా దేశ ప్రజలకు ఎంతో సేవలు అందించారని కొనియాడారు. ముఖ్య అతిధిగా 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని మున్సిపల్ మున్సిపల్ కార్యాలయంలో గల గాంధీజీ విగ్రహానికి ఎంఎల్ఎ తాతయ్య, చైర్మన్ రాఘవేంద్ర రావు, మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు నాయకులు, స్థానికులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, టౌన్షిప్ సిడబ్ల్యూసిలో, మహాత్మా గాంధీ పటానికి జెఎల్ఎం మైన్స్ ఇన్చార్జి నాగరాజు నివాళులర్పించారు. **కంచికచర్ల :** గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వి.బ్రహ్మం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ వేల్పుల సునీత పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండలంలోని కొత్తపేటలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ పత్తిపాటి సునీత, ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. **నందిగామ :** గాంధీ చిత్రపటానికి నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య బుధవారం నివాళులర్పించారు. గాంధీ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. **తిరువూరు :** తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సీనియర్ సభ్యులు పసుపులేటి శీనయ్య, పాకాల రామకృష్ణ గాంధీ, శాస్త్రీల చిత్ర పటాలకు పూలమాల్లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎం.హరికృష్ణ పాల్గొన్నారు. వైసిపి కార్యాలయం, కోర్టు ఆవరణ, బార్ అసోసియేషన్, కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు.

వన్‌టౌన్ : బుధవారం గాంధీ జయంతి కార్యక్రమం సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లోని గాంధీ పార్కులో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్కులోని మహాత్మ గాంధీ విగ్రహానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పూలమాల వేసి నివాళు లర్పించారు.

'సైకిల్ థాన్' ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయల భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ఈట్ స్ట్రీట్ వద్ద నిర్వహించిన సైకిల్ థాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛత అంటే కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాదు కాలుష్యం పరిశుభ్రత అని కాలుష్య రహిత సమాజంగా విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పడేందుకు సైకిల్ థన్ కార్యక్రమాలు విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించటం ఎంతో గర్వకారణమని తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన సైకిల్ థన్ కార్యక్రమంలో కేవలం పరిసరాల పరిశుభ్రతం గురించి అవగాహన కల్పించడానికి విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి విషయాలపై అవగాహన కల్పించేటట్టు స్వచ్ఛతపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి జెండా ఊపి సైకిల్థన్ ప్రారంభించారు. బందు రోడ్డు మీదుగా బెంజ్ సర్కిల్ వైపుగా యూటర్న్ తీసుకొని తిరిగి ఈ స్ట్రీట్ వద్దకు చేరుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ చీరన్ రాయ్, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, విద్యార్థులు, నగరవాసులు పాల్గొన్నారు.

విజేతకు చెక్కు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం 'ఇన్వైట్ యువర్ కమిషనర్' కార్యక్రమం విజేత, భారతి నగర్ రెండోలైన్‌లో ఉన్న ధవళేశ్వరపు నాగలక్ష్మి ఇంటి వద్దకు వెళ్లి, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా వారు నిర్వహించిన టెర్రస్ గార్డెన్ వీక్షించి వారికి రూ. పదివేల చెక్కును బహూకరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విష రసాయన రహిత ఆహారం పండించుకొని తినటం వల్ల మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని అన్నారు. టెర్రస్ గార్డెన్, బాల్కనీ గార్డెన్, బ్యాక్ యాడ్ గార్డెన్, ద్వారా వన్ ఎర్త్ వన్ లైఫ్ వారు సేంద్రియ పద్ధతిలో పండిస్తున్న కూరగాయలు, పండ్లు , పూలు వీరు చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఇటువంటి పద్ధతిని చిన్నపిల్లకు చిన్నతనంలోనే నేర్పించాలన్నారు. ప్రతి ఇంట్లో గార్డెనింగ్ చేయడం వల్ల పర్యావరణ వ్యవస్థ మెరుగుపడుతుందని తెలిపారు పక్షుల జీవ వ్యవస్థ కూడా దీంతో మెరుగుతుందని అన్నారు. రైతు బజార్లో పడేసిన కూరగాయలను తీసుకువచ్చి వాటితో ఎరువులు తయారుచేసి టెర్రస్ గార్డెన్లో ఆ ఎరువును ఉపయోగిస్తూ కూరగాయలను పండిస్తూ వారు పండించిన కూరగాయలనే వండుకుని తింటున్నట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థతో పాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు
- చల్లపల్లి మండల సిపిఎం కార్యదర్శిగా మళ్లీ మధు

మాట్లాడుతున్న వై. నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మండల కమిటీ సభ్యులు కృషి చేయాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. చల్లపల్లిలోని తలుపుల బైరాగి నగర్‌లో మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన బుధవారం చల్లపల్లి మండల సిపిఎం ఎనిమిదవ మహాసభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న నరసింహారావు మాట్లాడుతూ ప్రజా సంఘాల ద్వారా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. సభా అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శిగా యద్దనపూడి మధును మరోసారి ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మహమ్మద్ కరీముల్లా, బండారు కోటేశ్వరరావు, బళ్లా వెంకటేశ్వరరావు, కుంపటి బాబురావు, తలారి నాగేశ్వరరావు, మేడేపల్లి వెంకటేశ్వ రరావు, లంకపల్లి సత్యనారాయణ, షేక్ ముంతాజ్ బేగం ఎన్నికయ్యారు. సభా ప్రారంభానికి ముందు సిపిఎం సీనియర్ నాయకులు పల్లె సుబ్బారావు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జాతీయ నాయకులు సీతారాం ఏచూరి, తలుపులబైరాగి చిత్ర పటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు శీలం నారాయణరావు, బండారు కోటేశ్వరరావు, దేవు రామలక్ష్మి పాల్గొన్నారు.

యుద్ధనపూడి మధు

గీత కార్మికులకు మెరుగైన పాలసీ ఇవ్వాలని వినతి

గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మొవ్వ : గీత కార్మికుల జీవనోపాధి మెరుగు అయ్యే పాలసీ ఆలోచించే మంచి మనసు చంద్రబాబు ప్రభుత్వానికి ప్రసాదించమని కోరుతూ నిడుమోలు కల్లుగీత సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాక రామచంద్ర మాట్లాడుతూ 2024 అక్టోబర్ నెలలో నూతన కల్లు విధానం విడుదల చేసే సందర్భంగా ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని, గీత కార్మికులకు జీవనోపాధికి మెరుగయ్యి పాలసీ రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కా కార్యక్రమంలో, నిడుమోలు గీత కార్మిక సంఘం అధ్యక్షులు పామర్తి శ్రీను, గీత కార్మికులు ఉప్పలపు వేంకటాద్రి, కొనకళ్ళ రాంబాబు, జంపాన పోతురాజు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్‌జంక్షన్‌లో ఉన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వంతో ముందుకు వచ్చి తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. వీరవల్లి కి చెందిన మందారపు రమేష్ కుమార్, రాజేశ్వరిలు ప్రస్తుతం ఆగిరిపల్లిలో ఉంటు న్నారు. వీరి కుమార్తె అంకిత కు చిన్న వయస్సులోనే వెన్నుపూస సమస్య వచ్చింది. ఆపరేషన్‌కు మానవత రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు చేతుల మీదుగా 50,000 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. మానవత సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, జన్యావుల వెంకట సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్య నారాయణ, నారగాని కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

'స్వచ్ఛతా హి సేవ'లో ఆదర్శంగా నిలవాలి : : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజనఅన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం బెంజ్ సర్కిల్‌లోని పింక్ టాయిలెట్స్ దగ్గర ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన, ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు, నగర కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొని ప్రజలకు స్వచ్ఛత హి సేవ మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛ సంకల్పంతో ప్రతి గ్రామంలో ప్రతి మున్సిపాలిటీలో ప్రతి రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ గాంధీజీ ఆశయం స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యానికే కాదు నగరానికి తద్వారా రాష్ట్రానికి , దేశానికి గర్వకారణం అని అన్నారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు విస్తతంగా నిర్వహించామన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు నిరంతరాయంగా ప్రతిరోజు పలు కార్యక్రమాలను విఎంసి నిర్వహించిందన్నారు. వ్యాసరచన పోటీలు, వ్యక్తిత్వ పోటీలు, డ్రాయింగ్ పోటీలు తదితర పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిన్నపాటి ఉషారాణి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నవళి, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ బాబు శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు సెక్రెటరీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

విఎంసి ప్రాంగణంలో ఊడుస్తున్న మేయర్, కమిషనర్,అధికారులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - విజయవాడ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర స్వయంగా చీపుర్లు పట్టి విఎంసి ప్రధాన కార్యాలయంలోని రహదారులను ఊడ్చారు. ముందుగా మేయర్, కమిషనర్, ఇతర అధికారులు గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గాంధీజి స్ఫూర్తితో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థలో స్వచ్ఛత హి సేవ అంటూ సెప్టెంబర్ 17 నుండి మొదలుపెట్టి ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తెలిపారు. తదుపరి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజల మద్దతు, స్వచ్ఛత గురించి అవగాహన కల్పించే సెల్ఫీ స్టాండ్లలో పారిశుధ్య కార్మికులు కార్పొరేషన్ సిబ్బందితో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర సెల్ఫీ దిగి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జీ ఎస్ వి ప్రసాద్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి.సత్య నారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, మేనేజర్ ఏయూబి శర్మ, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరగతుల నిర్వహణకు అనుమతులివ్వడం తగదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : సెలవు రోజుల్లో పాఠశాల నిర్వహణకు ప్రత్యేక అనుమతులు ఇవ్వడం ఎవరి ప్రయోజనాల కోసమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులు (స్వాతంత్ర సమరయోధులు జయంతులు, ఆదివారం, రెండో శనివారం వగైరా) అయినప్పటికీ జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా పాఠశాలలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేటు యాజమాన్యాల వ్యాపారం కోసం జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అనుమతుల పేరుతో నిరంతరం వారికి సహకరిస్తుందన్నారు. తప్పు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై ఫిర్యాదు చేస్తే జిల్లాలో ఒక్కరి పైన కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. అనుమతులకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేస్తే చాలా ఉదాసీనతగా తల్లిదండ్రులు ప్రత్యక్షంగా వచ్చి ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటామని చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.

ఆసుపత్రి ప్రారంభం

ఆస్పత్రి ప్రారంభిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-ఉయ్యూరు : పేద, మధ్యతరగతి వర్గాలకు కూడా ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యసేవలు అందుబాటులో ఉండాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం ఉయ్యూరు కాటూరు రోడ్డులో ప్రముఖ వైద్యుడు జాన్ డేవిడ్ నూతనంగా నిర్మించిన హోప్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ను పార్థసారథి, హాస్పిటల్లోలో ఇతర విభాగాలను ఎమ్మెల్యే లు బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, ఎం. అనిల్ కుమార్ లు ప్రారంభించారు. సిఎల్ వెంకట్రావు, పి. స్పర్జన్ రాజు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్ల దృశ్యాలు

విద్యుద్దీపాలతో ప్రవేశద్వారం

క్యూలైన్లు

జల్లు స్నానాల ఏర్పాట్లు

బారికేడ్లు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులచే ఆశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం దసర ఉత్సవాల ఏర్పాట్లపై హోం మంత్రి అనిత మాట్లాడుతూ యాత్రికులకు, మహిళలకు, వద్దుకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. టైం ప్రకారం ప్రోటోకాల్ దర్శనాలు జరుగుతాయని, అన్ని శాఖల సమన్వయంతో దసర ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని తెలిపారు. క్యులైన్స్‌లో ఉన్నవారికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు బుధవారం ఆలయానికి విచ్చేసి దుర్గమ్మకి పట్టు వస్త్రాలు సమర్పించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపధ్యంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దుర్గమ్మకు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు దంపతులు, వన్‌టౌన్ సిఐ పోలీస్ శాఖ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం ఆచారంగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిబ్బందితో బృందంగా కలిసి వచ్చి సిపి రాజశేఖర్ బాబు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకుని ఆలయానికి చేరుకోగా ఆలయ ఈవో కె.ఎస్. రామారావు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం ఈవో వీరికి అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సిపి దంపతులు సమర్పించారు. దీంతో దసరా ఉత్సవాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి.

విస్తృత పోలీసు బందోబస్తు : సిపి

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల మూడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా తెలంగాణా, కర్నాటక ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో యాత్రికులు విచ్చేస్తారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో ప్రణాళికా బద్ధంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని లయోలా ఆడిటోరియం గ్రౌండ్స్‌లో నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు దసరా బందోబస్త విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రోటీన్ బందోబస్త్‌లా కాకుండా కొంత మనసు పెట్టి శ్రద్ధతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. యూనిఫాంలో విధులు నిర్వహించే సమయంలో ఇతరులు మనల్ని గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మూడు షిఫ్టుల్లో బందోబస్తు విధులు నిర్వహించే ఏర్పాట్లు చేయడం జరిగింది. క్యూలైన్లలో యాత్రికులు సక్రమంగా కదిలేలా కృషి చేయాలన్నారు.బందోబస్తు సందర్భంగా నిర్దేశించిన ప్రదేశంలో విధులు నిర్వహించడంతో పాటు రిలీవర్ వచ్చే వరకు పాయింటు వదలి వెళ్ళకూడదని సిబ్బందికి తెలిపారు. సెకార్డ్ ఇన్ ఛార్జ్‌లు చురుగ్గా వ్యవహరించాలన్నారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత సెక్టార్ ఇన్చార్జికి లేదా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతో పాటు డి.సి.పి.లు. గౌతమి షాలి, ఉదయరాణి, ఉమా మహేశ్వర రాజు, కృష్ణమూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.లు. జి.రామకష్ణ, ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్, ఇతర పోలీస్ అధికారులు, ఎ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు బందోబస్తు విధులకు హాజరైన సుమారు 6000 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హాజరైన పోలీసు సిబ్బంది

అవగాహన కల్పిస్తున్న సిపి రాజశేఖర బాబు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.